

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

23 మే 2025 పేజీలు : 08

శుక్రవారం




## అభివృద్ధి, సంక్షేమం

తెలుగు జాతి ఆత్మగౌరవం టీడీపీ

పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు

అనూహ్యంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం

ఆత్మకూరులో పట్టాలెక్కిన ప్రగతి



# తెలుగుదేశంకు రెండు కళ్లు

**పార్టీకార్యక్రమాలు రాష్ట్రంలోనే ద్వితీయం, తృతీయం : మినీమహానాడులో మంత్రి ఆనం**


**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి పేదరికనిర్మూలన లక్ష్యం కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండుకళ్ళుగా భావిస్తూ పాలనసాగిస్తున్న పాలనాదక్షుడని, పాలనాను భవశాలి అని, తనవంతుగా ఆదరించిన ఆత్మకూరు ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్నానని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన సారథ్యంలో ఆత్మకూరులో నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం భారీఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంస పాలనసాగించి అప్పులు, ఆర్థిక సంక్షోభం నెలకొనగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన అనుభవంతో అన్నింటినీ సరిచేస్తూ గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి సాధిస్తున్నారని, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను ప్రారంభించారని, అన్నిప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ పరంగా ఆత్మకూరులో గతంలో నాయత్వం సరిగాలేక నాయకులు, కార్యకర్తలు అయోమయం పరిస్థితిలో ఉండగా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు తాను ఇక్కడ పోటీచేయగా పార్టీని, గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు తనకు విజయం చేకూర్చారని, పార్టీపరంగా క్యాడర్‌లో ఉత్సాహం నెలకొందని, పార్టీసభ్యత్వంలో అందరి సమిష్టికృషితో రాష్ఠ్రంలో 1.49లక్షలతో తృతియస్థానంలో ఉన్నామని, శాశ్వత సభ్యత్వంలో రాష్ట్రంలో ద్వితియస్థానంలో ఉన్నామని, అధిష్టానం ఏ పిలుపునిచ్చినా కమిటీల ఏర్పాటు, తదితర కార్యక్రమాలను త్వరతిగతిన లక్ష్యం అధిగమిస్తున్నామని ఆనం వెల్లడించారు. రాష్ట్రంలో, ఆత్మకూరు నియోజకవర్గంలో గత పదేళ్ళుగా అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, సరైన సంక్షేమం జరగలేదని ఆయన పేర్కొన్నారు. గతంలో తాను ఆత్మకూరు నియోజకవర్గంలో వేలాదికోట్ల రూపాయలతో అభివృద్ధి సాధించానని, అనేక విద్య, వైద్య, పాలనా సంస్థలను సాధించానని, అయితే గత పదేళ్ళుగా ఇక్కడ ప్రగతిపడకేసిందన్నారు. నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల సారధ్యంలో భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు, నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అబివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషిచేస్తున్నామని ఆయన వెల్లడించారు.

**ఆత్మకూరులో పట్టాలెక్కిన ప్రగతికి**

అధికారం చేపట్టిన ఈ ఏడాదిలోగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రెండుదపాలు ఆత్మకూరుకు రప్పించి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అనేక హామీలు పొందామని, అవన్నీ త్వరలో కార్యరూపం దాల్చనున్నాయని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ ఏడాదిలో 74సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగగా ప్రజాదరణతో అన్నింటిని ఏకగ్రీవంగా తెలుగుదేశం కైవసం చేసుకుందని, 220 మంది కుటుంబాలకు సిఎం సహాయనిధులు 2.78 కోట్లు మంజూరు చేయించామని, పంచాయతీల్లో 378 పనులు 23.9కోట్లరూపాయలతో ప్రారంభించామని, సిసి రోడ్ల నిర్మాణాలకు కేంద్రనిధులుతో 53,348 సిమెంటు రోడ్లు మంజూరుచేయించగా పనులు జరుగుతున్నాయని, 6.37కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు ఆధునీకరించనున్నామని, 2.66కోట్లతో హాస్టల్స్ భవనాలకు మరమ్మత్తులు చేయిస్తున్నామని, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారంపేటవద్ద 37కోట్ల రూపాయలతో పనులు పూర్తిచేసిన పారిశ్రామిక పార్కును ప్రారంభించామని, పరిశ్రమలు తేనున్నమని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించనున్నామని, బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేయించి నలుగురుమంత్రులను రప్పించి ప్రారంభించామని, ఈ పాఠశాలను బాలికల జూనియర్ కాలేజిగా మంజూరకు ముఖ్యమంత్రి హామీ పొందామని, 3కోట్లతో భవనాలు నిర్మించనున్నామని, పదేళ్ళ క్రితం తాను మంజూరుచేయించిన ఆర్‌అండ్‌బి అతిథిగృహం ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉండగా 1.8లక్షల రూపాయలతో పనులుపూర్తిచేసి ప్రారంబించామని, విరువూరు-కలువాయిరోడ్డుకు 6కోట్లు మంజూరు చేయించామని, వీర్లగుడిపాడు, నాగులపాడు, నారంపేట రోడ్లకు 9కోట్లు మంజూరు చేయించామని, వీర్లగుడిపాడునుండి 15కోట్లతో వంతెన, రోడ్డు వేసి మండలకేంద్రమైన సంగంకు చేరువచేస్తున్నామని, రామస్వామిపల్లి-నల్లగొండ్ల రోడ్డుకు 6కోట్లు మంజూరయ్యాయని, 1.5కోట్లు పంచాయతీరాజ్ అతిథి గృహానికి మంజూరు చేయించామని, ఐదు విద్యుత్ సబ్‌స్టేషన్లకు, చేజర్ల, అనంతసాగరం

-మిగతా 2లో

## వేమిరెడ్డి దంపతులను ఆహ్వానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 2024-25 పదో తరగతి పాస్ అయిన పద్మశాలి విద్యార్థుల కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆహ్వానం పలికిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు తప్పకుండా హాజరవుతామని ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. పదో తరగతి పాస్ అయిన పద్మశాలి విద్యార్థులు ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి గౌరవ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని ఆహ్వానం పలికిన జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతామని ఇద్దరు గౌరవ ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కార్యక్రమ కన్వీనర్ బుధవరపుబాలాజీ, కో కన్వీనర్లు గుత్తికొండ శ్రీనివాసులు, రామనాథం రాజశేఖర్, చింతలపూడి పెంచలయ్య, సోమ గోపాల్, జానపాటి రామ సుబ్బయ్య, నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు కేవీ శేషయ్య, కాసశ్రీనివాసులు, గుత్తికొండవెంకయ్య, దొనేపూడి కోటేశ్వరరావు, కందల పెంచలయ్య, నందం పెంచలయ్య, కాసా బాలాజీ, మావిల్లా వెంకట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు జాతి గర్వపడేలా

## మహానాడు నిర్వహణ

- కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన
- సమన్వయ కమిటీ సభ్యులు, ఎంపీ వేమిరెడ్డి
- ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచన
- చరిత్రలో నిలిచిపోయేలా మహానాడును నిర్వహించాలి
- పరిశీలనలో పాల్గొన్న కడప టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడును నిర్వహించుకోవాలని మహానాడు సమన్వయ కమిటీ సభ్యులు, నెల్లూరు పార్లమెంటు సభ్యులు

-మిగతా 2లో

## మహానాడు ఏర్పాట్లపై నేతల భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ కోకన్వీనర్ పల్లా శ్రీనివాస్, కమిటీ సభ్యులు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంఎల్ఏ అమర్నాథ్ గారు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కడపలోని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో భేటీ అయిన నేతలు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వసతులు కల్పినపై మాట్లాడారు. మరో నాలుగు రోజులే ఉన్నందున ఏర్పాట్లు వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కనివిని ఎరుగని రీతిలో మహానాడు జరగాలని, ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోవాలన్నారు. భేటీలో కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంకు రెండు కళ్ళు





(మొదటి పేజీ తరువాయి)

మండలాల్లో అగ్నిమాపకకేంద్రాలు మంజూరు చేయించేలా హామీ తీసుకున్నామని, నాడు 100పడకల హాస్పిటల్‌గా తాను మంజూరు చేయించగా గత పదేళ్ళలో ఎలాంటి అభివృద్ధి లేనందున ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ప్రస్థుతానికి 150 పడకలుగా, భవిష్యత్తుతో 300పడకలుగా వృద్ధిచేయనున్నామని, అదనపు భవనాలకు 16కోట్లు మంజూరుచేయించానని, సోమశిలలో 30పడకల హాస్పిటల్ సాధించనున్నామని, గ్రామాల్లో దాహార్తికి 83.34కోట్లు మంజూరు చేయించానని, ఇంటింటికీ కొళాయి పథకం జలజీవన్ మిషన్ కేంద్రప్రభుత్వ నిధులు 870కోట్లతో మంజూరు చేయించామని, సోమశిల ప్రాజెక్టు గేట్లు, రోప్ మరమ్మత్తులకు 117కోట్లు మంజూరు చేయించానని, నాడు 1600 కోట్లతో ఆనం సంజీవరెడ్డి హైలెవల్‌కెనాల్ సాధించుకోగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పనులు ప్రారంభమయ్యేలా చేశానని, వెలుగుగొండ ప్రాజెక్టు పనులు పూర్తిచేయించి ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం, మర్రిపాడు మండలాలకు సాగునీరందించేలా కృషి చేస్తున్నామని, 86వేల ఎకరాలకు సాగునీరందగలవని ఆయన వెల్లడించారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్‌లు తదితరాలకు 43కోట్లు మంజూరు చేయించి సమగ్రాభివృద్ధికి, రింగ్‌రోడ్ల నిర్మాణాలకు 100కోట్లతో ప్రతిపాదించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్‌టిరామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుఅని, చంద్రబాబునాయుడు ఆయన ఆశయసాధనకోసం, పాలనాదక్షుడుగా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పట్టుదలగా కృషిచేస్తున్నారని ఆనం పేర్కొన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం అని ఆయన అన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మమానాడుకు అందరూ తరలిరావాలని ఆనం పిలుపునిచ్చారు.

### తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఇనుమడించిన ఎన్టీఆర్ : ఎంపీ వేమిరెడ్డి

తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేయగా చంద్రబాబు ప్రపంచగుర్తింపు తెచ్చారని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధికి చిహ్నంగా ఉన్నారని, ఆత్మకూరు ప్రజల అదృష్టమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. టీడీపీకి కార్యకర్తలే కొండంత బలం అని, ఇలాంటి పరిస్థితి ఏపార్టీలో ఉండబోదన్నారు. యువనేత నారా లోకేష్ సమర్థుడైన నాయకుడని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా యువగళం పాదయాత్రను దిగ్విజయవంతంగా సాగించారన్నారు. ఆత్మకూరులో మినీ మహానాడును గతంలో తానెన్నడూ ఏ పార్టీలో కూడా చూడలేదన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మహానాడుకు, శుక్రవారం నెల్లూరులో జరిగే పార్లమెంట్ స్థాయి మహానాడుకు టీడీపీ శ్రేణులు కదలిరావాలని ఆయన కోరారు. అభివృద్ధి సాధించడంలో ఆనం అత్యంత సమర్థుడని, ఈ ఏడాదిలోనే ఆత్మకూరుకు 45కోట్లు నిధులు సాధించారని, ఆయనను ఇక్కడ ఎన్నుకున్న ఆత్మకూరు ప్రజలు ఎంతో అదృష్టవంతులని వేమిరెడ్డి పేర్కొన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. దేశంలో మరెక్కడా తెలుగుదేశం లాగా కార్యకర్తల సైన్యం ఉండబోదన్నారు. కూడూ, గుడ్డ, గూడు నినాదంతో ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేయగా పేదరికనిర్మూలనా లక్ష్యంగా చంద్రబాబు పాలనసాగిస్తునప్నారన్నారు. వైసీపీ రాష్ట్రంలో అప్పుల బెడద, ఆర్థిక సంక్షోభం సృష్టించగా చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మరుక్షణం నుండి పరిస్థితిని చక్కదిద్దుతూ అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అజీజ్ అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, తెలుగుదేశం నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, మునగపాటి సునీత, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రా వెంకటసుబ్బ నాయుడు, పెళ్ళూరు సునీత, చీర్ల వెంకటేశ్వర్లు, గంగపట్నం చంద్రశేఖరయ్య, వేలూరు కేశవచౌదరి, ఆనం రంగమయూర్‌రెడ్డి, కటారి రమణయ్య, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్ గౌస్‌బాషా, కాటంరెడ్డి నారశింహారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, కొమ్మి సిద్ధులునాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండల టీడీపీ అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి (మండల టీడీపీ ప్రధానకార్యదర్శి), ఎల్.వి.రమణయ్య, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ చైర్మెన్), తలచీరు బాబునాయుడు, ఏలూరు మాల్యాద్రినాయుడు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, యర్రమల్లచిన్నారెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, గద్దె వీరరాఘవులునాయులు, షేక్ జిలానీబాషా, డాక్టర్ ఖాజామియా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ శిరాజుద్దీన్, గోరీ షబ్బీర్, శాఖమూరు నారాయణనాయుడు, గిత్తల రవి, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్, క్లస్టర్, గ్రామకమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సోమశిల ప్రాజెక్టుపనులు, సంగంబ్యారేజివద్ద అనుసంధాన రోడ్లు, ఆత్మకూరు ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి, జాతీయరహదారుల అనుసంధానం, సోమశిల పర్యాటకకేంద్రం తదితర 8తీర్మానాలు చేయగా పాల్గొన్న నేతలు, కార్యకర్తలు కరతాళధ్వనులతో ఆమోదం తెలిపారు.









## వేదగిరి పై ఘనంగా హనుమజ్జయంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం నరసింహ కొండపై వేదగిరి క్షేత్రంగా పేరు గాంచిన వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఉప ఆలయంగా ఉన్న వీరాంజనేయ స్వామి వారికి హనుమజ్జయంతి సందర్భంగా విశేష పంచామృత అభిషేకాలు విశేషాలంకారం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. దేవస్థానం ముందు భాగంలో కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకములు, విశేషాలంకారములు, వడమాలలు, మహా నివేదనలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు మాధవగిరి భాస్కరాచార్యులు, అర్చక స్వాములు అప్పలాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, మురళీధరాచార్యులు, ఉభయ కర్తలు రుద్రకోట శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదములు దేవస్థానం ఆధ్వర్యంలో వితరణ చేశారు.

**నిత్య అన్నదాన పథకంకు విరాళాలు :** జరుగుచున్న నిత్య అన్నదాన పథకంకు రూ.15,021లు విరాళాలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఉడాలి భాస్కర్ పద్మావతి జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు సునీత రాఘవన్ దంపతులు రూ.10,001లు, సత్యవేడు వాస్తవ్యులు ముప్పాల నరసరాజు పద్మమ్మ దంపతులు రూ.5,020లు విరాళాలుగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఖాతలకు దర్శనం, స్వామివారి శేష వస్త్రము, ప్రసాదం అందజేశారు. ఇంకా భక్తులందరూ నిత్యాన్నదాన పథకంకు సహకరించి స్వామివారి అనుగ్రహంకు పాత్రులు కావలసినదిగా ఆహ్వానించారు.

## తెలుగు జాతి గర్వపడేలా..

## మహానాడు నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం కడపలో మహానాడు నిర్వహించనున్న ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీ వేమిరెడ్డితో కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను వేమిరెడ్డి పరిశీలించారు. ఇప్పటివరకు చేసిన పనులపై అడిగి తెలుసుకున్నారు. భారీగా తరలిరానున్న నాయకులు, కార్యకర్తల వసతులకు సంబంధించి ఆరా తీశారు. అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. ఎంపీ వేమిరెడ్డితో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రవీంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఐదేళ్లలోపు చిన్నారులందరికీ వ్యాక్సిన్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ ఎంఆర్ (మీజిల్స్, రూబెల్లా టీకా) వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లాలో తట్టు, పొంగు, రూబెల్లా వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, చిన్నారులకు అందించిన టీకాల వివరాలను జిల్లా ఇమ్యూన్నైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు వేసుకోకుండా వున్న చిన్నారులను గుర్తించి ప్రతిఒక్కరికీ టీకాలు వేయాలన్నారు. తట్టు, పొంగు కేసులు నమోద్కెన ప్రాంతాల్లో ముమ్మరంగా సర్వే చేసి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మూడురౌండ్లలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఈనెల 26 నుంచి 31వరకు మొదటి రౌండ్, జూన్ 23 నుంచి 28 వరకు రెండో రౌండ్, జూల్కై 21 నుంచి 26వరకు మూడో రౌండు టీకాల కార్యక్రమం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో, మురికివాడలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్యకార గ్రామాలను లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాంతాల్లో ప్రతిఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఐదేళ్లలోపు ఏ ఒక్క చిన్నారి కూడా టీకాలు వేసుకోకుండా వుండకూడదని, ప్రతిఒక్కరికీ టీకాలు అందించేందుకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. జిల్లాలో ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ఉండడమే ప్రధాన లక్ష్యంగా ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిసిహెచ్‌ఎస్ పరిమళ, మెప్మా పిడి లీలారాణి, ఐటిడిఎ పివో మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ, డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చుంచులూరులో హనుమాన్ జయంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను గురువారం గ్రామస్తులందరూ కలిసి ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని పడమటినాయుడుపల్లి, మర్రిపాడు, శెట్టిసముద్రం కాలనీ, తిమ్మా నాయుడుపేట, అచ్చమాంబ ఆలయం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆంజనేయ స్వామి ఆలయాల వద్దకు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ శివార్లలోని నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై బైపాస్‌రోడ్డు సెంటర్‌వద్ద వెలసియున్న అభయాంజనేయస్వామి 60అడుగల విగ్రహం, ఆలయంలో గురువారం ఆంజనేయస్వామి జయంతి కార్యక్రమాన్ని భారీగా ఘనంగా నిర్వహించారు. గురువారం 5గంటలకు పంచామృతాభిషేకం, 6గంటలకు సహస్రనామపూర్వక ఆకుపూజ, 7గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం, 8గంటలకు వెంకట్రావుపల్లి శ్రీకోదండ రామాలయం నుండి పవనముడిదారుల శోభాయాత్ర నిర్వహించారు. 10గంటలకు శ్రీ అభయాంజనేయస్వామి-సుర్చలాదేవిల కళ్యాణోత్సవం నిర్వహించగా ఉభయకర్తలుగా ఆలయధర్మకర్త ఏటూరు సుధాకర్‌రెడ్డి- తీర్థకుమారి దంపతులు, ఏటూరు అశోక్‌రెడ్డి-శ్రీలత దంపతులు వ్యవహరించారు. 12గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5గంటలకు 60అడుగుల ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకం, 6.30గంటలకు స్వామివారికి ఆకుపూజ, 8గంటలకు చిన్నారులచే భరతనాట్యం, 10గంటలకు వెంకట్రావుపల్లికి చెందిన గుండాల పెంచలరెడ్డి బృందంచే పండరిభజనలు, తెల్లవారుజామున 4గంటలకు బాణాసంచా, అగ్నిగుండం, పదచలనం కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విరివిగా హాజరై స్వామివారిని, కళ్యాణోత్సవాలను తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అత్యంత కోలాహలంగా భక్తిప్రత్తులతో ఈ వేడుకలను సుధాకర్‌రెడ్డి స్వామి ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణమూర్తిస్వామి పూజలతో సాగించారు.

## వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణ శివారు ప్రాంతంలోని హనుమంతుని వాగు వద్ద వెలసి ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి, మండలంలోని యర్రబల్లిగడ్డ ఆంజనేయస్వామి, గండిపాళెం జలాశయం ఆవరణలో వెలసి ఉన్న అభయాంజనేయస్వామి ఆలయాల్లో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, అలంకరణలు నిర్వహించారు. హనుమంతుని వాగు వద్ద అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు గోత్రనామాలతో పూజలు చేపట్టి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# మా డబ్బులను దోచుకున్న హౌసింగ్ వారు..?

- పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం
- ఖండించిన బీజేపీ నేతలు మిడతల రమేష్, నరాల సుబ్బారెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మా డబ్బులు నాలుగు కోట్లు హౌసింగ్ వారు దోచుకున్నారు. పార్టీ ప్రతిష్టను దెబ్బతినేలా ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడాన్ని బీజేపీ నేతలు మిడతల రమేష్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరాల సుబ్బారెడ్డి సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఆదిలక్ష్మి అను మహిళా పనులు చేయడం లేదు గుత్తేదారు డబ్బులు తినేశారనీ చెప్పారంటున్నారు. వాస్తవానికి 15.2.2025 తేదీన బేస్ మెంట్ కు బుక్ చేసిన మెటీరియల్ స్టీలు సిమెంట్ను డిపార్ట్మెంట్ ఇంత వరకు డెలివరీ ఇవ్వలేదు. కానీ ఇల్లు పూర్తి కావస్తుంది. ఈరోజు ఉదయం 30వేల రూపాయలు మీరు అభియోగం చేస్తున్న మహిళ కాంట్రాక్టర్‌కు ఇచ్చింది. ఈ లబ్ధిదారునికి హౌసింగ్ అన్యాయం చేసిందా! గుత్తేదారుడు. అన్యాయం చేశాడ! వాస్తవాలు బయట పెట్టండి వెంకయ్యకు అతని కుమారుడికి 2022 సంవత్సరంలో కాంట్రాక్టర్ చేసిన పనికి వారి అకౌంట్లో డబ్బులు జమయ్యాయి. మూడు సంవత్సరాలు నుండిడబ్బులు అడుగుతుంటే మాకు ఇల్లు అవసరం లేదు మీ మెటీరియల్ తీసుకోండి అని చెప్పారు. సదరు విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌కు గ్రీవెన్స్‌లో తెలియజేశారు. హౌసింగ్ అధికారులు సమక్షంలో గోడను తీయడం జరిగింది. వాస్తవాలు మరుగును పరిచి తప్పుడు సమాచారం ఇవ్వడం తగదు. వెంకటరమణకు 20.6.2023 తేదీన జమైన 20వేల రూపాయలు అడిగితే అదనంగా 20వేలు అడిగినట్లు ప్రచారం జరుగుతుంది. వెంకయ్య కానీ రవణమ్మ కానీ మరి ఎవరైనా లబ్ధిదారులుకానీ చట్టబద్ధంగా ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చినట్లయితే ఆ గృహాలు పూర్తి చేసే బాధ్యత మేము తీసుకుంటాం. వందల కోట్లు దుర్వినియోగం జరిగాయి . అందువల్లే రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పనులు జరుగుతున్న నెల్లూరు జిల్లాలో మాత్రం పనులు ప్రారంభం కాలేదు. వందల కోట్ల దుర్వినియోగం వదిలేసి చట్టపరంగా రావలసిన 20వేలకు అక్రమాల పునాది అని పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలాప్రచారం చేయించడం మంచిది కాదని రమేష్ సుబ్బారెడ్డిలు తెలిపారు.

## మండల టీడీపీ అధ్యక్షులు నీలంకు..
## ఉపాధి హామీ పథకం ఆత్మీయ సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్‌కు గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మీయ సన్మానం చేశారు. పార్టీ అధ్యక్షులుగా ఆయన నియామకం ఆయన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కేకు కటింగ్ చేయించారు. అనంతరం పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ పథకంలో పని కావాల్సిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమ జయంతి వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని మూలాపెట లోని, ఇసనాకుల కామయ్య వీధి, చెమ్మండివారి తోటలో గల పాండురంగ స్వామి దేవస్థానంలో వెలిసి ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమ జయంతి సందర్భంగా బుధవారం చండీ హెూమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. హనుమజ్జయంతి ఉత్సవాలు సందర్భంగా 23వ తేదీ సాయంత్రం 7గంటలకు కళ్యాణం, 24వ తేదీన పేట ఊరేగింపు ఉంటుందని శ్రీ పాండురంగస్వామి, భక్త బృందం కమిటీ ఇసనాకుల మల్లికార్జున్ తెలిపారు.



## వివాహ ఖర్చులకు ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం గ్రామానికి చెందిన పులి లాబాను కుమార్తె సువర్ణ వివాహ ఖర్చుల నిమిత్తం జీఎంకే ట్రస్టు అధినేత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ చౌదరి గురువారం తన ప్రతినిధులచే రూ.5 వేలు నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బుడంగుంట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల స్వేచ్ఛతో.. బెల్ట్ షాపులు

- మద్యం దుకాణదారులకు స్వేచ్ఛ కలిగిస్తున్న అధికారులు
- నిబంధనలు ఉల్లంఘించిన బెల్ట్ షాపులు
- అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు
- విచ్చలవిడిగా మద్యం దందా




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులో ఉదయం ఐదు గంటల నుండి మొదలై రాత్రి 1:00 వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వం అనుమతితో నడిచే వైన్ షాప్‌లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు మాత్రం పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. వైన్ షాపులు ఉదయం 10 గంటల నుండి మొదలయ్యి.. రాత్రి 10 గంటల మూసి వేయగా బెల్ట్ షాపుల్లో మాత్రం ఏ అపరాత్రే అర్ధరాత్రి అయినా ఏటీఎం డబ్బులు ఎలా తీసుకుంటామో అలాగా బెల్ట్ షాపులో తలుపు తట్టిన క్షణంలో ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది. గతంలో ఉన్న షాపుల్లాగా ఉన్నట్లయితే బాగుండేదని ఇప్పుడు వెళ్ళ పక్కనే చిల్లర అంగళ్లలో పెట్టి ఎప్పుడు కావాల్సి ఉంటే అప్పుడు ఇవ్వడం ద్వారా యువత చెడిపోతున్నారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

### పేరుకే కిరాణా దుకాణం అమ్మేది మాత్రం మద్యం

సైదాపురం మండలంలోని 30 పంచాయతీ గ్రామాలలోను కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్ షాపులో యజమానులు సిండికేట్‌గా ఏర్పడి ఏ షాపు వారు ఏ ఏరియా బెల్ట్ వేయాలి.. ఆఏరియాలో కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనేవిధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇల్లా మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామాలలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు కారణంగా మద్యం ఏరులై పారుతోందని మద్యం యజమానులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని అయిన ఎవరు పట్టించుకోవట్లేదని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

### సంసారంలో మద్యం చిచ్చు

ప్రభుత్వం నిర్ధారించిన ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉంటుంది కానీ గ్రామాల్లో బెల్ట్ షాపులు పరిస్థితి ఏటీఎంలో అలా కార్డు పెడితే ఎలా డబ్బులు వచ్చినట్టు ఎలా ఉంటుందో గ్రామాలలో బెల్ట్ షాపుల్లో ఏ టైంలోనైనా గ్రామాల్లో బెల్ట్ షాపుల దగ్గర మద్యం విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చని సంసారాలలో చిచ్చు పెడుతుందని గ్రామాలలో బెల్ట్‌షాపు ఇళ్ల మధ్యలోనూ లేక రోడ్ల పక్కన కిరాణా దుకాణాల్లో నిర్వహిస్తుండడంతో ఎప్పుడు పడితే అప్పుడు దొరకడంతో యువకులు పెడదారి పడుతున్నారని, బెల్ట్ షాపులు గ్రామాలలో లేకుండా ఉన్నట్లయితే కొని కుటుంబాలు గ్రామాలలో కొంతమేర యువత బాగుపడే అవకాశం ఉందని తల్లిదండ్రులు గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు.

### జోరుగా బెల్ట్ షాప్ దందా..

సైదాపురం మండలంలో బెల్ట్ షాపుల మద్యం దందా జోరుగా సాగుతోంది. అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది లోపాయికారీగా బెల్ట్ షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారు. దీంతో బెల్ట్‌షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు పుల్లులు, ఆరు క్వార్టర్‌లుగా మారింది. ఫలితంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్‌షాపుల నిర్వాహకుల నుంచి అధికారులు, సిబ్బంది నెలవారీ మామూళ్ళు తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు బెల్ట్ షాపులకు ముకుతాడు వేస్తారా లేదా.. తామే ముక్కుకుతాడు వేసుకుని చోద్యం చూస్తూ ఉంటారా అని జనం గుసగుసలాడుకుంటున్నారు.

### ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం

ప్రభుత్వ నియంత్రణలను త్రోసిపుచ్చుతూ నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో బెల్ట్ షాపుల మద్యం దందా బలంగా జరుగుతోంది. ప్రజారోగ్యానికి ప్రమాదకరమైన ఈ అక్రమ వ్యాపారంపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. బెల్ట్ షాపుల నిర్వాహకుల నెల మామూలు మత్తులో అధికారులు నిద్రపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. బెల్ట్ షాపుల వల్ల స్థానిక గ్రామాలలో వైన్ షాపులు కన్నా పెద్ద స్థాయిలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. పరిమిట్ రూమ్ అనుమతులు లేకుండానే బహిరంగంగా మద్యం విక్రయాలు సాగిపోతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే ఈ మద్యం దందా సాగుతుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఖచ్చితమైన నిబంధనలతో మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకటించినా, అమలులో మాత్రం శూన్యం. కనీసం ఐదు లిక్కర్ బాటిళ్లు దొరికినా ఐదు లక్షల జరిమానా విధించాల్సిన నిబంధన ఉన్నా, అధికారులు నామమాత్రపు కేసులతో తప్పించుకుంటున్నారు. ఇది మద్యం మాఫియాతో ఉన్న సంబంధాల ప్రభావమా? లేక నెల మామూలు మత్తులో అధికారుల మొగ్గ చప్పుడా? అనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. ఇదే కొనసాగితే, బెల్ట్ షాపులు గ్రామీణ జీవితాన్ని పాడుచేసే స్థాయికి చేరుతాయని, ప్రభుత్వం తక్షణమే కళ్ళెం వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దుర్గంను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం దుర్గంపై గల మెట్ల మార్గం, కోనకాలవ, తొట్టి ప్రాంతాన్ని టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం కలిగిన ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక ప్రాం తంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దుర్గం పర్యాటక ప్రాంతంగా మారితే పలువురికి ఉపాది అవకాశాలు కలుగతాయన్నారు. అందులో భాగంగా తొలివిడతగా దుర్గంపల్లి మెయిన్ రోడ్డు దుర్గం మెట్ల మార్గం వరకు రూ.96 లక్షలు, హనుమంతుని వాగు వద్ద అభయాంజనేయస్వామి ఆలయం వరకు రూ.7 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం. చేపడుతున్నామన్నారు. అనంతరం ఉదయగిరి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే కోన కాలువ నీటిని రుచి చూశారు. కాలువ పక్కన ప్రజలు నడిచేలా మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు రియాజ్, నల్లిపోగు రాజా, నరసింహా, గడ్డం వెంకటేశ్వర్లు, బొజ్జా శ్రీనివాసులు, ఏడుకొండలు, తుమ్మల కిరణ్, పంచాయతీ డీఈ మణికుమార్, ఏఈ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్‌లలో అసిస్టెంట్ ఇంజనీర్లు కొరత



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని నగర నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లో అసిస్టెంట్ ఇంజనీర్లు కొరత తీవ్రంగా ఉంది. ముందే సిబ్బంది కొరత ఉండగా ఉన్న ఒక మహిళ అసిస్టెంట్ ఇంజనీర్ శెలవులో ఉన్నారు. దీంతో ఆమె పరిధిలోని డివిజన్‌లలో ఎమినిటీ కార్యదర్శికి అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. నగర పరిధిలో ఒకపక్క అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ వాటికి సంబంధించి అవసరమైన అసిస్టెంట్ ఇంజనీర్లు లేకపోవడం విశేషం. చాలాచోట్ల ఎమినిటీ కార్యదర్శులకే అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీంతో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. వారిలో కొందరు నాణ్యత కంటే పర్సెంటేజీలు పైనే ఎక్కువ మోజు చూపుతున్నారని విమర్శలు వినస్తున్నాయి. ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకున్నప్పటికీ వారి కంటే కూడా వారి కింద పని చేసే వర్క్ ఇన్స్పెక్టర్లే వాటిపై పర్యవేక్షణ చేయాల్సిన పరిస్థితి నగరపాలక సంస్థలో ఏర్పడిందని పలువురు అంటున్నారు. అదేవిధంగా నిటి సరఫరా కు సంబంధించి ట్యాంకర్ల ద్వారా ఇష్టానుసారంగా నీరు తరలిస్తున్నప్పటికీ వాటికి సంబంధించి పక్కాగా రికార్డులు కూడా లేకపోవడం విశేషం. నగర పాలక సంస్థ పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ నుంచి ఎన్ని ట్యాంకర్లు నిత్యం నీటి సరఫరా చేస్తున్నారు, వాటికి సంబంధించి వివరాలు కూడా పక్కాగా లేవని తెలిసింది. కనీసం ఆ డివిజన్ పరిధిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కూడా వాటిపై పర్యవేక్షణ చేయకపోవడం విశేషం. నగర నియోజకవర్గ పరిధిలో ఎక్కువ ఎమినిటీ కార్యదర్శులకే బాధ్యతలు ఇచ్చి కొందరు అధికారులు వారికొస్తున్న పర్సంటేజ్‌లను విరే హరిస్తున్నట్లు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. పేరుకే వారు ఉన్నప్పటికీ మిగతా కథంతా మిగతా అధికారులు నడుపుతున్నట్లు సమాచారం. దీనిపై విజిలెన్స్ అధికారులు సమగ్రంగా విచారణ జరిపితే పలు విషయాలు బయటపడే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## వచ్చే నెల నుంచి రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణీ

### డీలర్లకు సూచించిన తహసిల్దార్ స్వప్న



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వచ్చే నెల ఒకటో తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రేషన్ షాపుల వద్ద నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తహసిల్దార్ స్వప్న చౌక్ దుకాణాల డీలర్లకు సూచించారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో అన్ని షాపుల డీలర్లతో రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. 43 మంది డీలర్లు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడారు. చాలా కాలం తర్వాత షాపులు వద్ద సరుకులు పంపిణీ విధానానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తాసిల్దారు పేర్కొన్నారు. ప్రతి షాపు వద్ద పండుగ వాతావరణంలో సరుకులు పంపిణీ జరిగే విధంగా చూడాలని తెలియజేశారు. ప్రభుత్వం నియమ నిబంధనలు పాత విధానంలో ఉంటాయని తహసిల్దారు పేర్కొన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీలర్ల పట్ల ఉందని తాసిల్దారు తెలియజేశారు. ఈ సమాజంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రిక్కిసిన టీడీపీ శ్రేణులు పార్టీక్యాడర్‌లో నూతనోత్తేజం

పండుగలా సాగిన కార్యక్రమం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సారథ్యంలో గురువారం నిర్వహించిన తెలుగుదేశం మినీమహానాడు కార్యక్రమం దిగ్విజయవంతంగా జరిగింది. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ తదితరులు పార్టీపతాకాన్ని ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి స్వాగతంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన మహానాడు కార్యక్రమం నిర్వహించారు. బాలికల మాతెలుగుతల్లికి మంగళారతులు ప్రార్ధనాగీతం, అనంతరం నేతలచే జ్యోతి ప్రజ్వలనం గావించి కార్యక్రమం ప్రారంభించారు. తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించిన ఓ కార్యకర్త ఇటీవల మృతిచెందగా ఆయనకు మంత్రి నారాలోకేష్‌బాబు ప్రకటించిన 5లక్షల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు నేతలు అందజేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన అనారోగ్యబాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధినుండి మంజూరైన నిధుల చెక్కులను మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి, అజీజ్‌లచేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి చేసిన సుదీర్ఘప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అబ్దుల్‌అజీజ్, జిల్లాకేంద్ర సహకార బ్యాంక్ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డిలు ప్రసంగించారు. అనంతరం తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, తెలుగుదేశం నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, మునగపాటి సునీత, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, పెళ్ళూరు సునీత, చీర్ల వెంకటేశ్వర్లు, గంగపట్నం చంద్రశేఖరయ్య, వేలూరు కేశవచౌదరి, ఆనం రంగమయూర్‌రెడ్డి, కటారి రమణయ్య, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్ గౌస్‌బాషా, కాటంరెడ్డి నారశింహారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, కొమ్మి సిద్ధులునాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండలటిడిపి అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి (మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి), ఎల్.వి.రమణయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ చైర్మెన్), తలచీరు బాబునాయుడు, ఏలూరు మాల్యాద్రినాయుడు, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, యర్రమల్లచిన్నారెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, గద్దె వీరరాఘవులునాయులు, షేక్ జిలానీబాషా, డాక్టర్ ఖాజామియా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ శిరాజుద్దీన్, గోరీ షబ్బీర్, శాఖమూరు నారాయణనాయుడు, గిత్తల రవి, టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్, క్లస్టర్, గ్రామకమిటీల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో 20మంది యువకులు చేరిక

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఇందిరా భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దంతాలే మోహన్ ద్వారా కోవూరు నియోజకవర్గ పడుగు పాడు గ్రామానికి చెందిన బి.కిరణ్ కుమార్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో సుమారు 20మంది యువకులు చేరారు. వారిని దేవా కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏటూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి బాల సుధాకర్ గణేష్ బాబు బుచ్చి మండల అధ్యక్షుడు కిషోర్ బాబు శ్రీరాములు పాల్గొన్నారు.

## సెట్ కాన్ఫరెన్స్‌ను విస్తృతంగా నిర్వహించండి

### కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది మధ్య సెట్ కాన్ఫరెన్స్ ద్వారా విస్తృతంగా సమావేశాలను నిర్వహించుకొని టెలి కాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ఖర్చులను తగ్గించాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ విభాగాల అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విభాగాల వారీగా అందజేసిన వాకీటాకీ సెట్లలోని నిర్దేశించిన ఛానళ్ల లో వివిధ విభాగాల వారు కాన్ఫరెన్స్‌లు నిర్వహించుకునేందుకు అనువుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నాయని తెలియజేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని సంబంధిత విభాగాల ప్రతిరోజు కార్యక్రమాల వివరాలు, నివేదికలు, సర్వేలు, క్షేత్రస్థాయి దర్యాప్తులు తదితర అంశాలను ఎప్పటికప్పుడు సెట్ కాన్ఫరెన్స్‌ల ద్వారా అన్ని విభాగాల అధికారులు సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు. సెట్ కాన్ఫరెన్స్ లలో పాల్గొనని అధికారులు, స్పందించని అధికారులకు జరిమానాలు విధించబడునని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహువార్షిక గడ్డి సాగు.. పశువులకు ఆరోగ్యం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** బహు వార్షిక పశుగ్రాస గడ్డి సాగు పశువులకు ఆరోగ్యవంతంగా, అధిక పాల దిగుబడికి ఉపయోగపడుతుంది బహు వార్షిక గడ్డి పెంపకం అంటే ఒక సంవత్సరంలో కాకుండా ఎక్కువ సంవత్సరాల పాటు పశువుల మేత కోసం ఉపయోగించే గడ్డి రకాన్ని పెంపకం చేయడం బహు వార్షిక గడ్డి రకాలు పశువులకు అవసరమైన పోషకాలను అందించడానికి, మేతను అందించడానికి సహాయపడతాయి.

**ఎంచుకోవాల్సిన గడ్డి రకాలు :** బహు వార్షిక గడ్డి రకాలలో నేపియర్ ఎన్‌బి 21కో ఒకటి, మూడు పారాగడ్డి గిని గడ్డి అలసంద జనుము మొదలగునవి.

పశువులకు అవసరమైన మేత : బహు వార్షిక గడ్డి పెంపకం ద్వారా పశువులకు అవసరమైన మేత అందించవచ్చు. పశువులకు మేతను అందించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగవుతుంది, పాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది.

భూమి ఎంపిక : నీటి వసతి కలిగిన భూమిలో బహు వార్షిక గడ్డి సాగు చేయడం మంచిదిగా ఉంటుంది.

**ఎరువులు :** బహు వార్షిక గడ్డిని సాగు చేయడానికి ఎక్కువ ఎరువుల అవసరం లేదు ఎకరాకు నాలుగు టన్నుల పశువుల ఎరువు 20కిలోల భాస్వరం 16కిలోల పొటాషియం ఎరువును దుక్కిలో కలియదున్నాలి. ప్రతి కోత తరువాత 25కిలోల చొప్పున నత్రజని ఎరువులు వేయాలి దాంతో పాటుగా 15 రోజులకు ఒకసారి నీటి తడి ఇవ్వాలి.



**ప్రభుత్వ పథకాలు :** బహు వార్షిక గడ్డి పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుంది.

**పశుసంవర్ధక శాఖ అధికారుల సూచన :** ప్రస్తుతం సన్న చిన్న కారు రైతులు అర ఎకరా భూమి కలిగి ఉండి నీటి వసతి ఉన్నట్లయితే బహు వార్షిక గడ్డి పెంపకానికి దరఖాస్తు చేసుకోవచ్చని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కే.రఘునాథ్ తెలిపారు. ఈ గడ్డి పెంపకానికి సంవత్సరానికి 35వేల రూపాయలు ఖర్చవుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు పశుసంవర్ధక శాఖ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు గడ్డి విత్తనాలు సాగు అయ్యే ఖర్చు ఉపాధి హామీ పథకం ద్వారా అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు సన్న చిన్న కారు రైతు సర్టిఫికేటు ఆధార్‌కార్డు బ్యాంకు ఖాతా పుస్తకాల జిరాక్స్‌ను, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

## సర్వేపల్లిలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

### 3607 క్రియాశీలక సభ్యత్వాలు, 53 మంది వాలంటీర్ల కృషి

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను వాలంటీర్లకు ఘనంగా పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పార్టీ కోసం గత దశాబ్ద కాలంగా నిరంతరం కృషి చేసిన కార్యకర్తలకు భద్రత కల్పించే దిశగా ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని జనసేన ప్రారంభించింది. ఈ సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు ప్రమాద బీమా రూపంలో రూ.5లక్షలు, ప్రమాద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం



రూ.50వేల అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 3607 మంది సభ్యత్వాలు నమోదు చేయబడినట్లు ప్రకటించారు. వీటిని 53మంది క్రియాశీలక వాలంటీర్లు గ్రామస్థాయిలో కృషి చేసి సాధించారని ఆర్గనైజర్స్ పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా మరిన్ని సభ్యులను చేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు, ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, ఐటీ టీం పసుపులేటి ప్రసాద్, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, నారదాసు రవి, అశోక్, మస్తాన్, కిషోర్, చల్లా చెంచయ్య, మణి, గండు ఆనంద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొలనులో వైభవంగా హనుమ జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం శ్రీ కొలను గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో హనుమ జయంతి అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం హనుమజయంతి సందర్భంగా శ్రీకొలను గ్రామంలో కోదండరామస్వామి దేవస్థానం నందు ఆంజనేయ స్వామి వారికి తమలభారత్ ఆకులతో ఆకుపూజ నిర్వహించారు. ఉభయకర్తలు కల్లూరు చంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలు స్వామి వారికి చందనపు పూలమాలలు ప్రసాదాలు కైంకర్యం పూజలో గ్రామ మహిళలతో దేవస్థానం కిక్కిరిసింది అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నాగిరెడ్డి తిరుపాలు రెడ్డి కుమారుడు వెంకటేశ్వర్లు రెడ్డి వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలకు అన్నప్రసాదాలు అందించారు రాత్రికి భజరంగ్ ధళ్ ఆధ్వర్యంలో పాండురంగ స్వామి పండరిభజన తదనంతరం భక్తులు శ్రీనివాస్ గురువు సమక్షంలో అగ్నిగుండ ప్రవేశము జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత దృష్ట్యా వివిధ శాఖల అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత ఖఅధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కెన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం మారుతీ ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయా శాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొందరగా అనుమతులు ఇవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ముటేషన్స్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు చర్యలు చేపట్టని అధికారులపై క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదన్నారు. అధికారులం దరూ సమావేశ ఉద్దేశాలను అర్థం చేసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మా ణంలో ఉన్న ఆటోనగర్‌లోని ఇరిగేషన్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆహార ప్రాసెసింగ్ రంగంలోని సూక్ష్మ సంస్థలను ఆధునికరించడం, వ్యక్తిగత మైక్రో సంస్థలు స్థాపించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారికీ కరణ (పీఎంఎఫ్ఎంఈ) పథకాన్ని జిల్లాలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమలు, డిఆర్డిఏ, మెప్మా అధికారులు ఈ దిశగా కృషి చేయాలన్నారు. ప్రాజెక్టు వ్యయంపై 35 శాతం క్రెడిట్-లింక్డ్ మూలధన సబ్సిడీ గరిష్టంగా రూ.10 లక్షలు వరకు ఉన్నదని తెలిపారు.

### టీబీ బాధితులకు పోషక సహాయం అందించండి

పీఎం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా వివిధ కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా బబాధితులకు ఆర్థిక, పోషక సహాయం అందించాలని సూచించారు. టీబీ రోగులకు నెలవారీ పోషకాహార కిట్ అందించాల్సి ఉన్నందున, పరిశ్రమలు ఇతోధికంగా సాయం అందించాలన్నారు. టీబీ నిర్మూలన లక్ష్యాన్ని సాధించే క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు తోడ్పడాలన్నారు.

### పరిశ్రమ వర్గాలు యోగాంధ్రలో భాగస్వాములు కావాలి

జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రానికి భారత ప్రధాని విచ్చేయుచున్న సందర్భంగా యోగాంధ్ర పేరుతో నెల రోజులు పాటు జిల్లాలో ప్రత్యేక యోగ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు, ఎడిబుల్ ఆయిల్ యూనిట్ ఉద్యోగులు, ఇతర పరిశ్రమ వర్గాలు తమ పరిధిలో యోగాను ఆచరించే విధంగా అవగాహన కలిగించాలన్నారు. యోగాంధ్రలో అందరూ భాగస్వాములై ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ఎం శివకుమార్, ఆర్డీవోలు అనూష, పావని, వంశీ కృష్ణ, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, విద్యుత్, ఆర్ అండ్ బిఎస్ఈలు విజయన్, గంగాధర్, డిటిసి చందర్, జిల్లా టీబీ నివారణ అధికారి ఖాదర్ వలి, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్, శ్రీనివాసులు, భక్తవత్సలం, వెంకటేష్, కృష్ణపట్నం పోర్టు ప్రతినిధి రామ్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి

### కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటికి తిరిగి నిర్వహించే టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 22వ డివిజన్ పరిధిలో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్నుల సవరణల సర్వేను పూర్తి చేయాలని, రెవెన్యూ వసూళ్లలో గత ఆర్థిక సంవత్సరం కన్నా మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. బీవీ నగర్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. కేవిఆర్ పాఠశాల పరిసర ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణలను గుర్తించి వెంటనే వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ భవనాలకు కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. స్థానిక చిన్నపిల్లల ప్రైవేట్ స్కూలుకు కమర్షియల్‌కు బదులుగా రెసిడెన్షియల్ అసెస్మెంట్ డిమాండ్ మంజూరు చేసిన కారణంగా సంబంధిత సచివాలయ అడ్మిన్ కార్యదర్శికి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. స్థానిక మైపాడు గేట్ ప్రాంతంలో నూతనంగా జరుగుతున్న డ్రైను కాలువల నిర్మాణ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. మురుగునీరు సాఫీగా ప్రవహించేలా తగిన ప్రమాణాలను పాటించి, నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో ఉండేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి రోడ్డు ఆక్రమణలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్డు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకునేలా యజమానులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు. 37వ డివిజన్ పరిధిలోని ఏసీ బస్సు షెల్టర్ల నిర్వహణ, ఉపయోగిస్తున్న ప్రయాణికుల సంఖ్య, పనితీరులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శబరి శ్రీరామ క్షేత్రం లో శ్రీ హనుమజ్జయంతి



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసి యున్న శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో గురువారం శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయం హెూమాలు అభిషేకాలు, లక్ష మల్లెల అర్చన, పూర్ణాహుతి రాత్రి నగర ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.

## పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్ఠ





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తిరుమల నగర్ నందలి బట్టు వారిపాలెం గ్రామ రహదారి సమీపంలో నూతన నిర్మాణం చేసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 3:30 నిమిషాల నుండి ప్రాతః కాలపూజ, దీక్షా హెూమం, ప్రతిష్ట హెూమం, శాంతి హెూమం, పౌష్టిక హెూమం, మూల మంత్ర హెూమాలు జరిపించారు. అలాగే యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట శిఖర ప్రతిష్టలు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను జరిపించారు. అలాగే భింబకలాన్యాసం మహెూదనం బలి ప్రధానములు పూర్ణాహుతి, కుంభాభిషేకం, సర్వదర్శనం, ఆశీర్వచనం, శ్రేయ సంపాదనములు జరిపించారు. ప్రాణ ప్రతిష్ట అనంతరం స్వామివారి దర్శన భాగ్యం కలిగించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాట ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కోలాట ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. భక్తులు వింజమూరు, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను నిర్వాహకులు గానుగపెంట శ్రీహరిరెడ్డి పర్యవేక్షించారు.

## అనధికార నిర్మాణాలపై ఛార్జ్ షీట్లు దాఖలు చేయండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనుమతులు లేని నిర్మాణాలు, అనధికార కట్టడాలపై ఛార్జ్ షీట్లు దాఖలు చేసి యజమానులకు నోటీసులు అందజేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు దాఖలు అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు సమావేశంలో కమిషనర్ నందన్ పాల్గొని మాట్లాడారు. అనధికార కట్టడాల నిర్మాణాలను క్రమం తప్పకుండా వార్డు సచివాలయ పరిధిలో పర్యవేక్షించుకుంటూ, పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న కట్టడాలకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ పరిధిలోని ఇంటింటికి తిరిగి భవన నిర్మాణ అనుమతులు, ఇతర ధృవీకరణ పత్రాలను పరిశీలించాలని, ప్రతిరోజూ సచివాలయ పరిధిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నూతన నిర్మాణాలు, అదనపు కట్టుబడులను పరిశీలించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో కాస్మోటిక్ క్లినిక్ ప్రారంభం

- మెట్రో సిటీలకే పరిమితమైన కాస్మోటిక్ సర్జరీలు ఇక నెల్లూరులో
- సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు
- డాక్టర్ శ్రీనివాస రావు, డాక్టర్ శ్రీరామ్ సతీష్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన కాస్మోటిక్ సర్జరీ సేవలను నెల్లూరులో అందుబాటులోకి తీసుకొచ్చింది అపోలో స్పెషాలిటీ హాస్పిటల్. అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు నేతృత్వంలో ప్రత్యేకంగా కాస్మోటిక్ క్లినిక్ ను ఏర్పాటు చేసింది. ఈ క్లినిక్ ను గురువారం డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస రావు, యూనిట్ హెడ్ బాలరాజు ప్రారంభించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందాన్ని పెంపొందించుకొనేందుకు, వయస్సు పెరుగుదలతో ముఖంపై వచ్చే మార్పులను సరిచేసుకునేందుకు ఒకప్పుడు సెలబ్రిటీస్ మాత్రమే కాస్మోటిక్ సర్జరీలను చేయించుకునే వారని తెలిపారు. కానీ నేడు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అందరికీ అందుబాటు ఫీజులతో ఆ సేవలను ప్రారంభించిందని డాక్టర్ శ్రీరామ్ సతీష్ కొనియాడారు. కాస్మోటిక్ సర్జీల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు. నాన్ సర్జికల్ విధానంలో ముఖ్యంగా బొటాక్స్, ఫిల్లర్స్, ఫ్యాట్ ఇంజక్షన్స్, త్రెడ్ లిఫ్టింగ్, ఎక్సో సోమ్స్, స్కిన్ బూస్టర్స్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. సర్జికల్ విధానంలో ప్రధానంగా ఫోర్ హెడ్ లిఫ్ట్, బ్రో లిఫ్ట్, ఫేస్ లిఫ్ట్, నెక్ లిఫ్ట్ రైనో ప్లాస్టీ, బ్లెఫరో ప్లాస్టీ, డింపుల్ క్రియేషన్, లిప్ రిడక్షన్, లిప్ ఆగ్మెంటేషన్, హెయిల్ ట్రాన్స్ ప్రాంటేషన్, ఇయర్ కరక్షన్ ప్రొసీజర్స్, బ్రెస్ట్ ఆగ్మెంటేషన్ డబుల్ చిన్ కరెక్షన్ లాంటి కాస్మోటిక్ సర్జరీ సేవలు అపోలో హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రమాదాల్లో ముఖంపై ఏర్పడే మార్పులను సరిచేయించుకునేందుకే ఎక్కువ మంది కాస్మోటిక్ సర్జరీలు చేయించుకునేందుకు ముందుకొచ్చేవారని, కానీ నేడు అందాన్ని పెంపొందించుకునేందుకు, ముఖంపై ఉన్న అవయవాల చక్కటి కూర్పు కోసం కాస్మోటిక్ సర్జరీలను చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని, అందుకే నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకంగా కాస్మోటిక్ క్లినిక్ ను ఏర్పాటు చేశామన్నారు. సర్జరీకి అయ్యే ఫీజు కూడా అందరికీ అందుబాటులో ఉంటుందని, ఈ సర్జరీలు 100 శాతం సురక్షితమని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సీవీఆర్ రామలింగాపురం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సివిఆర్ రామలింగాపురం గ్రామం అభయ ఆంజనేయస్వామి ఆలయం నందు గురువారం రాత్రి పూజా కార్యక్రమాలు జరిగినాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఎల్లం గారి ఎల్లయ్య ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి పైగా ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . విశేష పుష్పాలంకరణతో ఆంజనేయస్వామిని అలంకరించి పూజ కార్యక్రమాలు చేశారు . అన్నదానం దాతగా షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వేమిరెడ్డి సురేష్ రెడ్డి వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపకులు యల్లం గారి రమణయ్య, మస్తానమ్మ దంపతులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శన భాగ్యం చేసుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులుయల్లంగారి యల్లయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కి సరైన గుణపాఠం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ కు మన భారత్ సరైన గుణపాఠం చెప్పిందని బిజెపి యువత వడ్డే శ్రీనాథ్ అన్నారు. కాశ్మీర్లో ని పహాల్గంలో ముష్కరులు చేసిన దాడి హేయమైనదన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్లో తమ సత్తాను చాతాయన్నారు. పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేయడంలో భారత సైన్యం చూపిన ధైర్య సాహసాలు అమోఘం అన్నారు. ఉగ్రవాదులు భారత సోదరులను 26 మందిని పొట్టన పెట్టుకున్నాయని, అసువులు బాసిన







కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యుద్ధంలో వీరమరణం చెందిన సైనిక సోదరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతానికి తమ మద్దతుగా గురువారం మండల కేంద్రమైన జలదంకిలో తిరంగా యాత్రను పార్టీలక తీతంగా మువ్వన్నెల జెండాను చేతబట్టి, భారత్ మాతాకీ జై అనే నినా దాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుట్టు బోయిన మాధవరావు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో భారత్ తమ సత్తా ఏంటో ప్రపంచ దేశాలకు చాటిందన్నారు. భారత్ వైపు ఉగ్రవాదులు కన్నెత్తి చూడాలంటేనే వెన్నులో వణుకు పుట్టే విధంగా భారత్ చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్సై లతిపున్నిసా, ఎంపీడీవో బ్రహ్మయ్య, భరతమాత ముద్దుబిడ్డలు, తదితరులు పాలుగోన్నారు.

# గిరిజనుడు మృతి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మ దేవి సమీపంలో ఇరిగేషన్ కాలవలో గిరిజన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి గ్రామం గిరిజన కాలనీకి చెందిన కృష్ణ (34) చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకుంటూ కాలవలో పడి చనిపోయి ఉంటాడని సందేహించారు. విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలియజేశారు. మృతదేహాన్ని కాలువలోంచి బయటకు తీశారు. మృతదేహం బాగా ఉబ్బి పోయింది. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీస్ శాఖ తెలిపింది.

## హనుమత్ జయంతికి ప్రత్యేక పూజలు

- ఉభయ కర్తలు చేవూరి దంపతులు





**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని సోమ వారపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీకోదండ రామస్వామి ఆలయంలో గురువారం హను మజ్జయంతి సందర్భంగా రామ భక్త హనుమాన్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలు చేవూరి జనార్దన్ రెడ్డి సులోచనమ్మ దంపతుల ఆధ్వర్యంలో భక్త ఆంజనేయునికి తమలపాకులతో ఆకు పూజ, సింధూరంతో పూజలు నిర్వహించారు. చందనపు పూలమాలలు, వడమాలలతో ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. జనార్దన్ రెడ్డి సులోచనమ్మ కుమారుడు కోడలు జయంత్ కుమార్ రెడ్డి, అపర్ణ లు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల కు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడి, రామనామ స్మరణతో మార్మోగింది.

## ఎమ్మెల్యే బొజ్జల జన్మదినం సందర్భంగా అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జన్మదినం వేడుకలను పురస్కరించుకుని టీడీపీ యువనాయకుడు, మాజీకౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో వెంకటగిరి బస్టాండు వద్ద సుమారు వెయ్యిమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, కుమార్తె హాజరయ్యారు. వారి చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఇలాంటి జన్మనది వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తండ్రి మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకష్ణారెడ్డి బాటలోనే నియోజకవర్గాన్ని అభివద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా ఇస్తున్నా రన్నారు. బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రజల నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, మల్లీశ్వరమ్మ, వంకాయల సిద్ధులయ్య, వినయ్, టీడీపీ నాయకులు, మహిళా నేతలు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు బొజ్జల శంకుస్థాపన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కల్లపూడి గ్రామంలో ఏడవ బ్రాంచ్ కెనాల్ మీద బ్రిడ్జి పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముని రాజ నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, కన్నలి ప్రవీణ్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగర పరిధిలోని నవాబుపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపీఎస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ మ్యాప్ చార్ట్, జనరల్ డైరీలను పరిశీలించి, పచ్చదనం పెంచాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఉన్న నేరా, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన ఆయన సమాజంలో చురుగ్గా వ్యవహరిస్తున్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులపై నిఘ పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని, కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించి, ప్రత్యేక బృందాలతో రికవరీ చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్య కేసులలో లోతుగా, సాంకేతికత ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తు చేయాలని తెలిపారు. హత్య, హత్యాయత్నం, వరకట్న వేధింపులు, ఫోక్సో యుఐ కేసులపై పలు సూచనలు చేసి.. అలసత్వం లేకుండా దర్యాప్తు వేగవంతం చేయాలని తెలియజేశారు. గంజాయి, మాదకద్రవ్యాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని అంతే కాకుండా పిఆర్‌జిఎస్ ఫిర్యాదులను ఎటువంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న వాహనాలను కోర్టు అనుమతితో వేలం వేయాలని ఆదేశించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాలు గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు, బాలి బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు, శాఖాపరమైన సమస్యలను అడిగి వెంటనే పరిష్కరించాలని స్టేషన్ ఇన్స్పెక్టర్ సీఐ వేణు గోపాల్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్‌హెచ్ఎఐ, రైల్వే, ఆర్ఓబిలు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎపిఐఐసి, మెగా ఇండస్ట్రియల్ హాబ్ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిచోట్ల ముటేషన్స్ పెండింగ్‌లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత ముటేషన్స్ కూడా పూర్తిచేస్తేనే ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులను పట్టాలెక్కిచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున, అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటీవీ శాఖాధికారి కె.మహబూబ్ భాష, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శివ కుమార్, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు అనూష, పావని, వంశీకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణారెడ్డి, ఎన్‌హెచ్ఎఐ ప్రతినిధులు, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పడుగుపాడు గ్రామం టీడీపీ నాయకుడు విన్నకోట రాఖి గండవరంకు చెందిన సిరి చందనతో వివాహం జరిగింది. ఇందులో భాగంగా మూడో రోజు గండవరంలో ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సామాన్య కార్యకర్త రిసెప్షన్‌కి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విచ్చేసి నూతన దంపతులను కలకాలం నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు. నమ్ముకున్న వారికి అండగా ఉంటామని మరోసారి వేమిరెడ్డి దంపతులు నిరూపించారు. వీరి వెంట రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వధూవరుల తల్లిదండ్రులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హనుమజ్జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరం స్టోన్ హౌస్ పేటలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరి ఆలయంలో పుష్పాలంకారణతో ప్రత్యేకంగా రూపొందించిన హనుమంతుల వారి ప్రతిమను ఆమె దర్శించుకున్నారు. అనంతరం కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో ముంగమూరు చైతన్య రెడ్డి, ఆడపాల అనీష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏడు మద్యం సీసాల స్వాధీనం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలోని దుత్తలూరు మ ండలం వెంకటంపేట గ్రామంలో నిర్వహిస్తున్న అనధికార మద్యం బెల్టు దుకాణంపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐదీప్తికరంత్ గురువారం తెలిపారు. ఈ దాడుల్లో ఏడు మద్యం సీసాలతోపాటు నిర్వాహకున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం..

### ఎలాంటి సమస్య వచ్చినా పార్టీ తోడుగా నిలుస్తుంది : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని నెల్లూరు సిటీ వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం వైసీపీ నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ మండల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు, అధికారులు తమను ఇబ్బంది పెడుతున్న తీరును పలువురు వైసిపి నేతలు ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు ఆత్మస్థైర్యం పెంపొందించేలా మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ రాష్ట్రంలో ప్రజలు 11 సీట్లు ఇచ్చినప్పటికీ జగన్మోహన్ రెడ్డి మొదటి రోజు నుంచే వైఎస్ఆర్సిపి నేతలు ప్రతి ఒక్కరు ప్రజలకు తోడుగా ఉండాలని సూచించారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. అధికారి పార్టీ నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధిస్తున్నారని అందులో భాగంగా పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించడం, వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడడం అడ్డు అదుపు లేకుండా చేస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలను ఇబ్బంది పెట్టిన వాళ్ళని.. రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో వారిపై అక్రమ కేసు బనాయించి బెయిల్ రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ సర్వేపల్లి నియోజకవర్గంలో నేతలేవరు భయపడకుండా.. పార్టీ కేడర్ ఈరోజు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కష్టకాలంలో ఈరోజు పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తుంచుకుంటారని వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఈ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 140 స్థానాలు కైవసం చేసుకోవడం తధ్యమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్పడవద్దని చంద్రశేఖర్ రెడ్డి భరోసానిచ్చారు. అధికార పార్టీ నేతలు ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. వైఎస్ఆర్సిపి నేతల సమస్యలను అవసరమైతే రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసి న్యాయపరమైన మద్దతు కోరుతామని అందుకు తాను ముందుండి మీలో ఒకడిగా నడుస్తానని భరోసానిస్తూ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

